



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం | 08 మే 2025

పేజీలు 8


# యుద్ధ సన్నద్ధత











- కర్నూలులో కొండారెడ్డి బురుజు,నంద్యాలలో రామ్‌నాథ్ సర్కిల్‌లో మాక్‌డ్రిల్
- దాడులు చేస్తే రక్షించుకునే పద్ధతుల్లో శిక్షణ
- పాల్గొన్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ బ్యూరో :** పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులు దాక్కున్న పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల శిబిరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మన దేశం 'ఆపరేషన్ సింధూర్' పేరుతో ప్రతిదాడులకు దిగిన నేపథ్యంలో దాయాది దేశం ఎప్పుడైనా దాడులకు తెగబడే ప్రమాదాన్ని ఎదుర్కొనే దిశలో యుద్ధసన్నద్ధతలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోన్న సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్ బుధవారం కర్నూలు, నంద్యాలల్లో నిర్వహించారు. కర్నూలులో కొండారెడ్డిబురుజు వద్ద, నంద్యాలలో రామ్‌నాధ్ థియేటర్ సర్కిల్‌లో ఈ కార్యక్రమాలను జిల్లా అధికారులు నిర్వహించారు. కేంద్ర హోంమంత్రిత్వశాఖ జారీ చేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు, వరదలు, ఉగ్రవాద దాడులను అనుకరిస్తూ ప్రజలు, అధికారులు ఎలా వ్యవహరించాలి, ఎలా స్పందించాలన్నది అవగాహన కల్పించారు. మాక్ డ్రిల్ నేపథ్యంలో ప్రజలు భయభ్రాంతులకు గురి కాకుండా ముంద స్తు సమాచారాన్ని ఇచ్చిన అధికారులు ఆ తర్వాత కార్యక్రమాన్ని నిర్వహించారు. సైరన్ మోగించిన అధికారులు ఆ సమయంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది ప్రజలతోనే చేసి చూపించారు.





## అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి

- జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి అని వారి ధైర్య సాహసాలు యువతకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా కొని యాడారు. బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా టూరిజం శాఖ ఆద్వర్యంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని ఆయన జరిపిన పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి అని అన్నారు. అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులం తా తప్పకుండ తెలుసుకోవాలని, 2లో

## చేనేత కార్మికులు పారిశ్రామికవేత్తలు కావాలి

- చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రతి చేనేత కార్మికుడు పారిశ్రామికవేత్త కావాలని చేనేత, జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి ఆకాంక్షించారు. బుధవారం కర్నూలులో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో చేనేత కార్మికుల ఐడి కార్డులు, సొసైటీ ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత కార్మికులు సొసైటీలుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. సొసైటీలుగా ఏర్పడితేనే ముద్రరుణాలు, ఆరోగ్యబీమా, నూలుపై సబ్సిడీ లాంటి పథకాలు సమర్థవంతంగా వినియోగించుకోవచ్చని ఆమె చెప్పారు. రాష్ట్రంలో 2,849 మంది చేనేత కార్మికులకు పెన్షన్ ఇస్తున్నామని, కేవలం 3 సొసైటీలు మాత్రమే పని చేస్తున్నాయని ఆమె చెప్పారు. స్వయంసహాయక సంఘాలలో ఉండే విధంగా చేనేత మహిళలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపితే నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద నిధులు విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. 2లో



## వైభవంగా శ్రీ వాసవీ జయంతి ఉత్సవ వేడుకలు



పూజలందుకున్న వాసవీమాత

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణం లోని కొండాపేట శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో బుధవారం ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవీమాత జయంతి ఉత్సవాలు 14వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి . ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్, పట్టణ కార్యదర్శి శ్రీరామ వెంకటసుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి గుండా రవికుమార్‌ల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛరణ మధ్య ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు 108 కళశాలతో అభిషేకం, పంచామృతాభిషేకం, 2లో

## మే 12న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు

- 76 కేంద్రాల్లో పరీక్షలు
- పకడ్బందీగా నిర్వహించాలని

ఆదేశించిన జాయింట్ కలెక్టర్ బి.నవ్య



కర్నూలు, మేజర్‌న్యూస్ : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న నేపద్యంలో వాటిని పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లాలో 76 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబోతున్నట్లు ఆమె చెప్పారు. బుధవారం కలెక్టరేటర్‌లోని మిని కాన్ఫరెన్స్ హాలులో ఇంటర్మీడిట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహిణపై అధికారులతో ఆమె సమీక్షించారు. మిగతా 2లో

## కూలిపోయిన వాటర్ ట్యాంక్

- తృటిలో తప్పిన ప్రమాదం
- నాణ్యత లోపం వల్లే కూలిపోయిన వాటర్ ట్యాంకు
- అధికారుల పర్యవేక్షణ కరువు
- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని రాఘవేంద్ర నగర్‌లో 2017లో నిర్మించిన వాటర్ ట్యాంకు బుధవారం కూలిపోయింది. ఈ వాటర్ ఓవర్‌హెడ్ ట్యాంకును నాబార్డు నిధులతో రూ.25లక్షలతో నిర్మించారు. దీని నీటి సామార్థ్యం రూ.40వేల లీటర్లు, గత 10రోజుల నుంచి సూగూరు ఎస్ఎస్ ట్యాంకు నుంచి గజల్ జీవన్ మిషన్ కింద మంత్రాలయం రాఘవేంద్రపురంలో నిర్మించిన వాటర్‌ఓవర్ హెడ్ ట్యాంకుకు పైపులైన్ వేశారు. ఈ నీటిని కూడ గత 10రోజుల నుంచే ట్యాంకు సప్లయ్ చేయడం జరిగిందని అధికారులు

# మహిళలు నైపుణ్యంలో క్రమశిక్షణతో నేర్చుకోవాలి



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మహిళా సంఘాలలోని మహిళలకు బ్యూటిషన్, మగ్గం వర్క్, టైలరింగ్‌లో నేర్పిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులను క్రమశిక్షణతో నేర్చుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మి ఐక్య సంఘం గౌరవ సలహాదారులు విజయభారతమ్మ, మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మొదటి విడతగా 25మంది మహిళలకు మూడు నెలల పాటు బ్యూటీషియన్, మగ్గం వర్క్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ది చెందుతుందని గతంలోనే చంద్రబాబునాయుడు హయాంలో మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారన్నారు. అందులో భాగంగా కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండలానికి 500ఉచిత కుట్టుమిషన్లను ఇచ్చి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. నైపుణ్య శిక్షణ తరగతులు చాలా ఖర్చుతో కూడుకున్న విషయమని ప్రతిఒక్కరు క్రమశిక్షణతో నేర్చుకుని నైపుణ్యం సాధించి సొంతంగా ఉపాధి ఏర్పాటు చేసుకుని మీ కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ విద్యాసాగర్, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డి సుబ్బారాయుడు, టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, టిడిపి నాయకులు భూపాల్‌రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, జికె అల్లాబాబు, విజేయుడు, పట్రేలా మోహన్, సర్వార్, శివుడు, సూర రాజన్న, రామాంజనేయులు, వివిధ గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు, మండల సమాఖ్య కమిటీ సభ్యులు, ఏపిఎం వెంకట్రామిరెడ్డి, సిసిలు, విఓఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మగ్గం అల్లికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

# వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం



శ్రీబాలాజీ కల్యాణ మండపంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి



స్వామి వారికి పూజలు చేస్తున్న ఉభయదాతలు



స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీబాలాజీ కల్యాణ మండపంలో కొలువైన శ్రీవెంకటేశ్వరస్వామి పద్మావతి దేవిని పరిణయమాడిన వైశాఖ శుద్ధ దశమి పురస్కరించుకుని కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసులు, చైతన్య ధర్మపత్ని వైష్ణవి, సురేష్‌బాబు ధర్మపత్ని జయలక్ష్మి దంపతులచే వైభవంగా నిర్వహించారు. ఈకల్యాణ మహోత్సవంలో 250 మంది పాల్గొని వెంకటేశ్వరస్వామి అనుగ్రహాన్ని పొంది ఉన్నారు. కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో కల్యాణ మండపం ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి నారాయణ, కశెట్టి చంద్రశేఖర్, గురుచరణ్ దాస్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కొలిచే వారికి కొంగు బంగారం అవుకు చెన్నకేశవుడు

### - కల్యాణోత్సవంలో పాల్గొనున్న మంత్రి బి.సి దంపతులు



**అవుకుమేజర్,న్యూస్ః** శ్రీ భూలక్ష్మీ సమేత చెన్నకేశవస్వామి దేవాలయం దాదాపు 800 సంవత్సరాలక్రితం అవుకు రాజులచే కోటలో నిర్మించారు. ఈ దేవాలయంలో స్వామి వారి మూలవిరాట్‌తోపాటు అక్కీదేవి అమ్మవారి మూలవిరాట్ కూడా ఉన్నారు. ఈ దేవాలయంలో ఈ నెల 9వ తేదీ శుక్రవారం నుంచి 17వ తేది వరకు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలోని భక్తులందరికీ కూడా కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలిచి వారి కోరికలను తీరుస్తాడని నమ్మకం గ్రామ ప్రజల్లో ఉంది. బ్రహ్మోత్సవాలు 9వ తేదీ శుక్రవారం ధ్వజారోహణము, కళశస్థాపన, అంకురార్పణము కార్యక్రమాలతో ప్రారంభమవుతుంది. 10వ తేదీ శనివారం ఉదయం 8గంటల నుండి 8:45 నిముషాల లోపల స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. ఈ కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి ధర్మపత్ని బి.సి ఇందిరా రెడ్డి గార్లు పాల్గొని స్వామి అమ్మవార్లకు వస్త్రాలు, తలంబ్రాలు, బియ్యం, మంగళ సూత్రాలు సమర్పిస్తారు. ఈ కళ్యాణోత్సవంలో వారు పాల్గొంటారు. అదేరోజు రాత్రి స్వామి వారు హనుమంతు వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. 11వ తేదీన ఆదివారం సింహ వాహనం, 12వ తేదీ సోమవారం శేషవాహనంపై స్వామి వారు గ్రామంలో విహరిస్తారు. 13వ తేదీన మంగళవారం ఉదయం శ్రీమతి కాసుల మహానందతాని ధర్మంచే బ్రాహ్మణులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాత్రి స్వామి వారికి గరుడోత్సవం నిర్వహిస్తారు. ఈ వాహన సేవ వెంట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. 14వ తేదీ బుధవారం ధ్వజరోహనం,



15,16 గురు, శుక్రవారాల్లో రథోత్సవం నిర్వహిస్తారు. 17వ తేదీన వసంతోత్సవంతో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ముగుస్తాయి. 16వ తేదీ శుక్రవారం ఉదయం 6గంటల నుండి ఒంగోలు జాతి సీనియర్ వృషభరాజములు రాతిదూలం పోటీలు నిర్వహిస్తారని వీటికి 1వ బహుమతి లక్ష రూపాయలు, ద్వితియ బహుమతి 80వేలు, తృతీయ బహుమతి 60వేలు, నాల్గవ బహుమతి 40వేలు, ఐదవ బహుమతి 20వేలు, 6వ బహుమతి 10వేల రూపాయలను దాత రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఇస్తారని నిర్వాహకులు తెలిపారు. ఏదైనా వివరాలు కావాలంటే ఈ కార్యక్రమం నిర్వాహకుడు సుగాలి వెంకటరమణ నాయక్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి గారికి వారి ద్వారా తెలుసుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు.

# కూలిపోయిన వాటర్ ట్యాంకును వైసీపీ నాయకుల పరిశీలన



**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్ర నగర్ చివరి భాగంలో ఉన్న వాటర్ ట్యాంకు కూలిపోయిన విషయం అందరికి తెలిసిందే. అయితే టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి,ఎంపిటీసీ సభ్యులు వెంకటేశ్ శెట్టి, వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యుడు మల్లికార్జున, వీరారెడ్డిలు ప్రదేశానికి వెళ్లి కూలిపోయిన ట్యాంకును పరిశీలించారు. అనంతరం ఎఈ వెంకట్రాముడుతో మాట్లాడగా 2017లో నిర్మాణం చేపట్టగా గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండడం ఇటీవల ట్యాంకుకు వాటర్ సప్లయ్ ట్రైన్లను చేయడం వలన కూలిపోయిందని ఎఈ వివరించారు. ట్యాంకు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

# ప్రతి కార్మికుడుకి చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

### - జూనియర్ సివిల్ జడ్జి జోష్నాదేవి



మాట్లాడుతున్న జూనియర్‌సివిల్ జడ్జి జోష్నాదేవి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జోష్నాదేవి పేర్కొన్నారు. బుధవారం జాతీయ కార్మిక దినోత్సవ వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రామ పంచాయతీలో ఈఓ నరసింహులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడు తూ, ఉద్యోగ భద్రత, పనికితగ్గ వేతనం, పనిగంటలు, కార్మికులకు అందే సదుపాయాలు, అవకాశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మధుబాబు, ప్యానల్ లాయర్లు నగేష్, సూరజ్, నబీ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేరుసోములలో విష్ణుకంటి క్షేత్రంలో ఘనంగా ఉత్సవాలు



**సంజామలమేజర్, న్యూస్ః** సంజామల మండల పరిధిలోని పేరుసోముల గ్రామంలో వెలిసిన విష్ణుకంటి క్షేత్రంలో 17వ ఉత్సవ వేడుకలకు ముస్తాబైంది. గ్రామంలో కంబగిరి లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం, రామ్మోహన్ స్వామి జయంతి మూడు రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తైయినట్లు కంబగిరిస్వామి ఉపాసకులు శ్రీ రామ్మోహన్ స్వామి తెలిపారు. మొదటిరోజు విష్ణు సహస్ర పారాయణం, అంకురార్పణ, ప్రథమ అగ్ని నిత్యవిధి, వేద పఠనం, బ్రహ్మంగారి చరిత్ర , నాటక ప్రదర్శన, రెండవరోజు 108 కళశాభిషేకం, అన్నకూట ఉత్సవం గోవర్ధన నగిరిదారి అలంకారం, మూడవరోజు శ్రీ ఆదిలక్ష్మి, సిద్దలక్ష్మి సమేత శ్రీ కంబగిరి లక్ష్మీ నరసింహ వారి కళ్యాణోత్సవం , గరుడ వాహనంతో స్వామి వారి ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఉత్సవం సందర్భంగా ఆలయం విద్యుత్ అలంకరణతో కలకలాడుతుంది.

# ఆకస్మిక విపత్తుల పై మాక్‌డ్రిల్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలోని మాక్‌డ్రిల్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ విష్ణుచరన్, జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణాలు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మాక్‌డ్రిల్ నిర్వహణ పై సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ మాక్‌డ్రిల్ అనేది ఉగ్రవాద దాడులు, ప్రకృతి వైపరీత్యాలు లేదా సామూహిక ప్రమాదాల వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆకస్మిక విపత్తులపై నంద్యాల పట్టణంలో మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమాయత్తం కావాలని సూచించారు. మాక్‌డ్రిల్స్ నిర్వహణకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని డీఆర్వో రామునాయక్‌ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వైద్యశాఖ వారిని 108 వాహనాలు, స్ట్రెచర్స్ అత్యవసర మెడికల్ అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పట్టణంలోని రామనాథ్ థియేటర్ వద్ద మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు ప్రజలో అవగాహన తీసుకుని వచ్చారు. మాక్‌డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితులను అనుకరించే సాంకేతిక శిక్షణా కార్యక్రమం అన్నారు. మాక్‌డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరుకోవడం, తలను కాపాడుకోవడం వంటి టెక్నిక్‌లను చేర్చుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జావలి, డీఆర్వో రామునాయక్, ఆర్డీవో విశ్వనాథ్, పట్టణ సీఐలు, ఎస్ఐలు, తహశీల్దార్లు, సాయుధ బలగాలు పాల్గొన్నారు.



గాయపడిన వారికి చికిత్స విధానాన్ని తెలియజేస్తున్న వైద్యులు




ఆకస్మిక విపత్తులు సంభవించినప్పుడు ఏవిధంగా స్పందించాలో తెలియజేస్తున్న దృశ్యం



అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరును చూపిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

# ఉషా వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లా క్రీడా సాధికార సంస్థ సహకారంతో పెద్దమార్కెట్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉషా వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం క్రీడల అభివృద్ధి అధికారి బి భూపతిరావు లాంచనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ సమయాన్ని వృధా చేసుకోకుండ ఉదయం వేలలో ఇలాంటి శిక్షణ శిబిరాలలో పాల్గొని సాయంత్రం సమయాలలో మీకు నచ్చిన వాటిలో శిక్షణ పొందాలని తెలియజేశారు. ఇలాంటి శిక్షణ శిబిరాలు క్రీడాకారులకు తొలి మెట్టులాంటివని క్రమం తప్పకుండా శిబిరాలలో పాల్గొనడం ద్వారా మంచి క్రీడాకారులుగా రాణిస్తారన్నారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు అల్పాహారాన్ని అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఉషా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, తైక్వాండో మాస్టర్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ మాత అశీస్సులు అండగా ఉంటాయి..

– అమ్మవారి సన్నిధిలో ప్రముఖ పారిశ్రామిక వేత్త విట్టా రమేష్
– వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు




**ఆస్పరి, మేజర్ న్యూస్ :** భక్తాదులకు వాసవీమాత ఆశీస్సులు ఎళ్లవేళలా అండగా ఉంటాయని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో కొలువైన శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో వాసవీ మాత జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారి మూల విరాట్‌కు క్షీరాభిషేకం, వివిధ పండ్ల రసంతో అభిషేకాలు చేశారు. సాయంత్రం అమ్మవారికి ఆకుపూజ, సామూహిక కుంకుమార్చన, పల్లకీసేవ, మహా మంగళ హారతివంటి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్యమహిళలు కళ శాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన ఆర్యవైశ్య విద్యార్థి, విద్యార్థినీలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఏదగాలని, వ్యాపార రంగంలో కూడ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శేఖరయ్య శెట్టి, సంఘం నాయకులు సుధాకర్, మాణిక్యం, రవి, సూరయ్య, పవన్ కుమార్, జనార్ధన్, ర ఘు, తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ పారిశ్రామిక వేత్తను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

# ముత్యాలపాడులో ఘనంగా పెద్దమ్మ దేవర






ముత్యాలపాడులో దేవర సందర్భంగా గ్రామదేవత పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో గ్రామ దేవత పెద్దమ్మతల్లి దేవరా పండుగను మంగళ, బుధవారాలలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగ్రామంలోని ప్రతి ఇల్లు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతో నిండి గ్రామం కిట కిటలాడి, పండుగ వాతవారణం నెలకొంది. ఈ సందర్భంగా మంగళవారంరోజున గ్రామంలో ప్రతి ఇంటి నుండి చల్లా సేకరించి బాణలలో నింపు తిరిగి గ్రామంలోని ప్రజలందరకి పంచి పెట్టడం ఈ పెద్దమ్మతల్లి దేవరలో సాంప్రదాయం. ముత్యాలపాడు గ్రామంలో రాత్రి వేలాదిగా తరలి వచ్చిన భక్తుల మధ్య సాంప్రదాయ మేళాతాళాలతో ఊరేగింపు నిర్వహించి చేరువు కట్ట సమీపంలోని పోలిమేరలో ఉన్న పెద్దమ్మతల్లి అరుగుపై గ్రామ దేవత శ్రీపెద్దమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అదేవిధంగా అర్ధరాత్రి దేవరా పోతురాజుతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని – పోలిమేరంతా పోలి చల్లారు. అనంతరం గ్రామస్తులు గ్రామ దేవత పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. దేవరా పోతురాజుతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పోలిమేరంతా పోలి చల్లారు. అనంతరం గ్రామస్తులు గ్రామ దేవత పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. దేవర ఉత్సవంలో పాల్గోన్న గంగుల : ముత్యాలపాడు గ్రామంలో నిర్వహించిన దేవర ఉత్సవానికి బుధవారం వైఎస్సార్సిపి ఆళ్ళగడ్డ మాజి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, నాయకులు భూమా కిషోర్రెడ్డి, గంగుల విజయసింహారెడ్డిలు పాల్గోన్నారు. వారు స్థానిక పార్టి నాయకుడు శేషు రమేష్ ఇచ్చిన విందులో పాల్గోన్నారు. వారి వెంట ఎంపీపీ వీరభద్రుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్రెడ్డి,పవన్ కుమార్ గౌడ్, సర్పంచ్ గోవిందయ్య, నాయకులు మల్లారెడ్డి, రహీమాన్ తదితరులు ఉన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహానీయుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి డీఆర్ఓ ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వాతంత్ర సముపార్జన కోసం అలుపెరగని పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. బ్రిటీషర్ల పాలనలో ప్రజలు అనుభవిస్తున్న దురాగతాలను తెలుసుకొని వాటిని అరికట్టడానికి అందరినీ ఏకీకృతం చేసి బ్రిటిషర్లపైకి విప్లవాన్ని ప్రారంభించారన్నారు. ఈ విప్లవ పోరాటంలో ఎందరో విప్లవ యోధులు వారికి చేయుతగా నిలవడంతో బ్రిటీషర్లపై పలు దఫాలుగా దాడి చేశారని తెలిపారు. 1922 నుంచి 1924 వరకు రెండు సంవత్సరాల పాటు మన్యం ప్రాంతంలో అసమానమైన వీరునిగా దేశ స్వాతంత్రం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను విడిచిన మహానీయుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి సీతారామరాజు అలుపెరుగని పోరాట స్ఫూర్తిని జీవితంలో అవలంభించుకొని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని డీఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్సై ఓబులేష్

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా, ఏబీఎమ్ యూత్ ఆధ్వర్యంలోజిల్లా స్థాయి క్రికెట్ టో ర్నమెంట్, టెన్నిస్ బాల్ పోటీలనుమిడుతూరు ఎస్సై సిహెచ్ ఓబులేష్, మండల వైఎస్సీపీ కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ తిరునాల సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఆధ్వర్యం లో సంప్రదాయాలకు అనుగుణంగా ఆటలపోటీలను ఏర్పాటు చే యటం అభినందనీయమన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులను సూచించారు అనంతరంపరిచయ కార్యక్రమం చేసుకున్నారు అనంతరం క్రీడాకారులతో ఎస్సై వైసిపిమండల కన్వీనర్ కొద్దిసేపు



క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు ఈ కార్యక్రమంలో టిడిపి యువజన విభాగం నాయకుడు యారభం ప్రమోద్ రెడ్డి ,బి రమణ ,హనుమన్న, దాస్ ,సతీష్, హరి, ప్రకాష్ మధు ,మల్లీ ,నవీన్ ,ఏబీఎన్ యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కరెంటు చార్జీలను పెంచినకూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి

**ఆలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కరెంటు చార్జీలను పెంచమని చెప్పి అధికారం లోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం పేద ప్రజలపై కరెంటు చార్జీలను భాదుతూ ఉందని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. బుధవారం ఆలూరు విశ్రాంతి భవనం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న విద్యుత్ చార్జీలు పెంచుతునే ఉన్నారని చంద్రబాబు నాయుడు అధికా రం లో వచ్చిన ప్రతిసారి విద్యుత్ ఛార్జ్ లు పెంచు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి..

తూనే ఉన్నారన్నారు.వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు విద్యుత్ ఛార్జ్ లు పెంచలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం చేసే మోసాలను ప్రజలందరు గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వానికి ప్రజలు తొందరలో బుద్ధి చెపుతార న్నారు..పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే ధర్నాలు చేస్తామని అలాగేడనాపురం నుండి హొళగుంద వరకు తారురోడ్ వేయాలని తెలిపారు.. వైస్సార్సీపీ నా యకులు భాస్కర్,అరికెర వీరేష్, మల్లికార్జున, తిక్క స్వామి,బాబు లు పాల్గొన్నారు.

# మండలంలో కౌలురైతు గ్రామసభ.!



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో బుధవారం మండల వ్యవసాయ కార్యాలయం నందు ఏ.ఓ.మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో కౌలురైతు గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తముడు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు సమన్వయంతో కౌలురైతు గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.భూమిలేని కౌలు రైతులు భూ యజమని నుండి కౌలుపత్రం పొందుకోవాలని కౌలు పత్రం ద్వారా రెవెన్యూ అధికారుల ద్వారా కౌలుకార్డు పొందుకువాలని సూచించారు.ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్, పంట నష్టం, పంట ఇన్సూరెన్స్ వంటి పథకాలు పొందుకోనుటకు తప్పనిసరిగా రెవెన్యూ అధికారులు జారిచేసే కౌలు కార్డు పొందుకోవాలని మండల వ్యవసాయధికారి జి.మల్లేష్ కుమార్ తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తముడు,మండల వ్యవసాయధికారి జి.మల్లేష్ కుమార్, సి.బెళగల్ గ్రామ ఎంపీటీసీ ఈరన్న గౌడ్,రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకడుబూరు ఎంపిడిఓగా పదవి భాద్యతలు స్వికరించిన జి.ప్రభావతిదేవి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలం స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సూపరిం డెంట్ గా విధులు నిర్వహిస్తున్న జి. ప్రభావతిదేవి ప్రమోషన్ పై పెద్దకడుబూరు మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారిణిగా బుధవారం పదవి భాద్యతలు స్వికరించినట్లు ఎంపిడిఓ జి. ప్రభావతిదేవి విలేకరులకు తెలిపారు. అలాగే ఇదే కార్యాలయంలోఇన్చార్జ్ ఎంపిడిఓగా పని చేస్తున్న మేకల జయరాముడు మండల ఇవోఆర్డీగా భాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు.

# వడదెబ్బకు వైసిపి ఎంపిటిసి -2 బడెమ్మ మహిళ మృతి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామానికి చెందిన వైసిపి ఎంపిటిసి - 2.బి.బడెమ్మ వయస్సు (60) అనే మహిళ అనారోగ్యంతో పాటు వడదెబ్బకొట్టి బుధవారం మృతి చెందింది.మృతురాలు కుటుంబ సభ్యులు. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నతుంభళం గ్రామానికి చెందిన వైసిపి ఎంపిటిసి సభ్యురాలు బడెమ్మ అనే మహిళ గత నాలుగైదు రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఉండేదన్నారు. అయితే బుధవారం రోజు ఉదయం పొలం పనులకు వెళ్లిందని అయితే విపరీతంగా ఎండలు వడగాలులు వల్ల అమె తట్టుకో లేక ఎండలు విపరీతంగా ఉండడంతో ఆమె ఎండి వేడిమికి తట్టుకోలేక పొలం నుండి నేరుగా తన ఇంటికి చేరుకొనే సరికే కుప్ప కూలి పోయిందని వారు చెప్పారు. వడదెబ్బకొట్టడంవలనే బడెమ్మ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# నూతన వధూవరులను వైకుంఠం ప్రసాద్, కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆశీర్వాదం



**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** టీ డీపీ మాజీ ఇంచార్జీ వైకుంఠం ప్రసాద్, వాల్మీకి కార్పొరే షన్ ఛైర్మన్ బొజ్జమ్మలు ఓ వివాహ వేడుకలో పాల్గొన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆస్పరి గ్రామంలో మాజీ ఎంపిపి కృష్ణయాదవ్ పిలుపు మేరకు టీడీపీ నాయకులు ఎడ్డి శ్రీనివాసులు కూతురు నందిని, దుమ్మ గోవర్ధన్ పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపిపి రత్నం కృష్ణయాదవ్, వెంకటేశులు, మాజీ జెడ్పిటీసీ ఉచ్చీరప్ప, దేవనకొండ, ఆలూరు టీడీపీ మండల కన్వీనర్లు విజయ భాస్కర్, మొలగవల్లి అశోక్ యాదవ్, జనసేన మండల కన్వీనర్ అరవింద్, ఆలూరు మార్కెట్ మాజీ డైరెక్టర్లు సంజన్న, గోవిందు, నాయకులు నర్సిరెడ్డి, సుదర్శన్, రాఘవేంద్ర, సర్పంచ్ ఆంజనేయ, ఎంపిటీసీ నరసప్ప, శేషిరెడ్డి, కృష్ణమోహన్, మాజీ ఎంపిటీసీ మల్లి, వార్డు మెంబర్లు హంపయ్య, వీరేష్, ఉపేంద్ర, నరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ అభివృద్ధి పనుల్లో భాగంగా నేడు గురువారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపిఎస్‌పిడిసిఎల్ ఈఈ శేషాద్రినాయుడు, ఏడిఈ నాగప్రసాద్‌లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని నరసింగరావు పేట, సంకల్‌బాగు ప్రాంతాల్లో నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని కావున ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య అని కర్నూలు సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జిలాని బాషా, ఎమ్మెల్సీ సుధాకర్ బాబులు అన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 53వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు దామోదరం సంజీవయ్య కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవయ్య నలుగురు ప్రధానమంత్రుల క్యాబినెట్‌లో మంత్రిగాను, రెండుసార్లు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగాను, ముఖ్యమంత్రిగా అత్యున్నత పదవులు పొందారన్నారు. ఆయన ఎలాంటి ఆస్తులు సంపాదించలేదని అలాంటి మహోన్నత వ్యక్తి మన జిల్లాలో జన్మించడం మనకు ఎంతో గర్వకారణమన్నారు యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్రనాయుడు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్‌టీయుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, మహిళా నాయకురాలు ప్రమీళ, వెంకట సుజాత, సుబ్రమణ్యం, సంజీవయ్య, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని సంతపే టకు చెందిన హుసేన్ వలి (40) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఈ వ్యక్తి తాపీ మేస్త్రీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వ్యక్తి కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరె వేసుకొని ఆత్మహత్యయత్నా నికి పాల్పడటంతో కుటుంబ సభ్యులు గమనించి స్థానిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.



ఆత్మహత్య చేసుకున్న హుసేన్ వలి

# అహోబిల క్షేత్రంలో మాక్ డ్రిల్

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పౌరుల భద్రతపై మాక్ డ్రిల్స్ నిర్వ హించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసింది. ఇందులో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆల యం వద్ద మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. వైమానిక దాడులు జరిగినప్పుడు అప్రమత్తం చేసే సైరన్లు మోగగానే ప్రజలు ఏం చేయాలన్నది ఈ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. శత్రుదేశం దాడి చేసినపుడు తమను తాము ఎలా రక్షించుకోవాలో సామాన్య పౌరులకు డి.ఎస్.పి ప్రమోద్ అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆలూరు గ్రంధాలయంలో వేసవి తరగతుల ఉత్సవాలు...

**ఆలూరు,మేజర్ న్యూస్ :** గ్రంథాలయ వేసవి శిక్షణ తరగతుల ఉత్సవాలలో భా గంగా చిన్నారులకు చంద మామ కథలు, చారిత్రాత్మక కథలను చిన్నారులకు చెప్ప డం జరిగిందని గ్రం థాల య అధికారి విజయ భాస్క ర్ తెలిపారు.అలాగే విద్యార్థుల చేత కథ చెప్పించడం అలాగే పుస్తక పఠనం చేయించారు.అనంతరం విద్యార్థులచే పద్యాలు విద్యార్థులకు ఆట పాటలతో పాటు క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్ మాట్లా డుతూ వచ్చే నెల 6వ తేదీ వరకు గ్రంథాలయాలలో ఈ సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రా మ్ ఉంటుందని కావున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ ప్రోగ్రామ్ ను సద్వని యోగం చేసుకోవాలని తెలిపారు గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




చిన్నారులకు కథలు చెబుతున్న గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్

# AP TET Paper IIA

## Prevoius Paper (Held on 17/10/2024)

(గత సంచిక తరువాయి.....)

**48. 'దృష్టి' ఈ పదానికి వికృతి**
1. దిస్టి 2. దిష్ట
3. దిట్ట 4. దిష్టె

**49. శార్దూల పద్యానికి సంబంధించని దానిని గుర్తించండి**
1. యతిస్థానం 13వ అక్షరం
2. ప్రాసయతి వేయవచ్చును
3. మొత్తం అక్షరాలు 19
4. ప్రాసనియమం కలదు.

**50. 'మనుషుల గుంపు, ఏనుగు' పదాలు నానార్థాలుగా గల పదం**
1. గ్రావము 2. సమాజం
3. సమితి 4. సమవేతము

**51. 'నీవు పరీక్ష బాగా రాయి' ఈ వాక్యంలో 'నీవు' అనేది**
1. ఉత్తమ పురుష ఏకవచనం
2. ప్రథమ పురుష బహువచనం
3. మధ్యమ పురుష ఏకవచనం
4. మధ్యమపురుష బహువచనం

**52. సంధి జరిగే రెండు పదాలలో పరపదంలోని మొదటి అచ్చును ఇలా అంటారు.**
1. పరస్వరం 2. పూర్వస్వరం
3. పూర్వపదం 4. పరపదం

**53. ఒక వ్యక్తి జీవితంలో సంఘటనల మధ్య సంబంధాన్ని కళాత్మకంగా చిత్రించే ప్రక్రియ**
1. వ్యాసం 2. కథానిక
3. అనువాదం 4. ఆత్మకథ

**54. 'నాన్నకు రాయని ఉత్తరం' కథా సంపుటి వీరి రచన**
1. పాలడుగు సత్యవతి
2. పవని నిర్మల ప్రభావతి
3. పింగళి బాలాదేవి
4. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ

**55. సాందీపుడు గురువు. శ్రీ కృష్ణుడు శిష్యుడు. సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మారిస్తే**
1. సాందీపుడు గురువు కానీ శ్రీకృష్ణుడు శిష్యుడు కాదు.
2. సాందీప శ్రీకృష్ణులు గురుశిష్యులు
3. సాందీపుడు శ్రీకృష్ణుడు శిష్యగురువులు
4. సాందీపుడు గురువు శ్రీకృష్ణుడు శిష్యుడు

**56. 'పెడ చెవిన పెట్టు' జాతీయాన్ని ఈ అర్థంలో ఉపయోగిస్తారు.**
1. చెప్పిన విషయాన్ని గ్రహించడం
2. చెప్పిన విషయాన్ని అర్థం చేసుకోవటం
3. చెప్పిన విషయాన్ని నిర్లక్ష్యం చేయడం
4. చెప్పక పోవటం

**57. 'సుగ్రీవ విజయం'**
1. తొలి నవల 2. తొలి నాటకం
3. తొలి ప్రబంధం 4. తొలి యక్షగానం

**58. 'నాకు తెలుసు' అని వృద్ధుడన్నాడు. ఈ వాక్యానికి పరోక్ష కథనం**
1. నాకు తెలుసని వృద్ధుడనలేదు.
2. అతనికి తెలుసని వృద్ధుడన్నాడు
3. తనకు తెలుసని వృద్ధుడన్నాడు
4. 'తనకు తెలయదని' వృద్ధుడు అన్నాడు.

**59. 'సరభసోత్సాహం' పదంలోని సంధి**
1. యణాదేశసంధి 2. వృద్ధిసంధి
3. గుణసంధి 4. యడాగమసంధి

**60. సజ్జన సాంగత్యం ఎప్పటికీ మంచిదని చెప్పడమే ఉద్దేశంగా గల పాఠం**
1. సందేశం 2. పయనం
3. ధన్యుడు 4. జానపదుని జాబు

**61. క్రింది వానిలో విషయతంత్ర పరీక్షల ప్రయోజనం కానిది?**
1. జవాబు వ్రాయడానికి తక్కువ సమయం పడుతుంది.
2. వ్రాతలో వేగం, శైలి ప్రభావం ఈ పరీక్షలపై ఉంటుంది.
3. ఈ పరీక్షలు విశ్వసనీయత కల్గి ఉంటాయి.
4. ఈ పరీక్ష నిర్వహణ సులభం

**62. ఒక నికష ఇద్దరిచే మూల్యాంకనం చేయబడింది. 2వ మూల్యాంకనంలో ప్రతి విద్యార్థి యొక్క మొదటి గణనకు మూడు గణనలు పెరిగినట్లు కనుగొనబడింది. అయిన ఆ నికషకు ................ కలదు.**
1. సప్రమాణత 2. వస్త్వాశ్రయత
3. విశ్వసనీయత 4. నిర్వహణా సౌలభ్యత

**63. ఈ క్రింది వానిలో ఏవి 'విద్యాప్రణాళికా నిర్మాణ సూత్రాలు'గా పరిగణించబడతాయి?**
ఎ. ప్రయోజన విలువ బి. సన్నాహ విలువ
సి. కఠినతా సూత్రం డి. వ్యాసక్తి సూత్రాలు
1. ఎ,బి,సి 2. బి,సి,డి
3. సి,డి,ఎ 4. ఎ,బి,సి & డి

**64. సాత్విక్ అనే 7వ తరగతి విద్యార్థి 'వృత్తాన్ని గీసాడు'. ఇందులో సాధింపబడిన లక్ష్యం**
1. జ్ఞానం 2. అవగాహన
3. అన్వయం 4. నైపుణ్యం.



**65. 'సంశ్లేషణ పద్ధతి' గుణాలు**
ఎ. సంక్షిప్తం బి. సమాచారాత్మకం
సి. సమస్యల సాధన మందకొడిగా ఉండును.
1. ఎ,సి 2. ఎ,బి
3. బి,సి 4. ఎ,బి,సి

**66. 'పై' విలువ సుమారుగా 3.1416 అని మొదటిసారిగా తెలియజేసిన గణిత శాస్త్రవేత్త**
1. అరిస్టాటిల్ 2. ఆర్యభట్ట
3. యూక్లిడ్ 4. పైథాగరస్

**67. విద్యుత్ ప్రవాహ లీకేజీ వల్ల ఏర్పడే విద్యుత్ షాక్ నుండి మనల్ని రక్షించుకోవటానికి మనం**
1. భవనాలకు ఎర్తింగ్ అమర్చాలి.
2. భవనాలకు తటిద్వాహకాలను అమర్చాలి.
3. భవనాలను ఎత్తులో నిర్మించాలి.
4. భవనాలను విద్యుత్ బంధక పదార్థంతో నిర్మించాలి.

**68. ఒక వస్తువు నిట్టనిలువుగా పైకి కదులు తున్నపుడు దాని త్వరణం మరియు వేగాల మధ్య కోణం**
1. $0^0$ 2. $90^0$
3. $180^0$ 4. $270^0$

**69. పరమాణు సంఖ్య 13గా గల మూలకం యొక్క కెర్నెల్‌లో గల ఎలక్ట్రాన్ల సంఖ్య**
1. 13 2. 12
3. 10 4. 3

**70. లోహాలు, సోడియం హైడ్రాక్సైడ్‌తో చర్య జరిపి ఏర్పరచునది**
1. కార్బన్ మోనాక్సైడ్ వాయువు
2. ఆక్సిజన్ వాయువు
3. కార్బన్ డయాక్సైడ్ వాయువు
4. హైడ్రోజన్ వాయువు

**71. బోర్-బ్యురీ ప్రకారం కర్పరం-ఎన్ లో నింపగలిగే గరిష్ట ఎలక్ట్రాన్ల సంఖ్య**
1. 2 2. 18
3. 8 4. 32

**72. చర్య-ప్రతిచర్య బలాలు**
1. ఒకే వస్తువు పై పనిచేస్తాయి
2. భిన్న వస్తువులపై పనిచేస్తాయి
3. ఒకే దిశలో పనిచేస్తాయి
4. విభిన్న రేఖల వెంబడి పనిచేస్తాయి.

**73. అంతరాళంలో ఒక బిందువు వద్ద ద్రవ్యరాశి, బారానికి సమానమైతే గురుత్వత్వరణం (జి) విలువ**
1. 0 2. 9.8 మీ/సె2
3. అనంతం 4. 1

**74. ధ్వని ప్రకంపనలను గ్రహించే మానవ చెవిలోని భాగం**
1. కాక్లియా 2. స్వరతంత్రులు
3. పిన్నా 4. కర్ణభేరి

**75. వెనెగర్‌కు ఒక చిటికెడు బేకింగ్ సోడా కలిపారు. ఈ చర్యలో వెలువడే వాయువు**
1. కార్బన్ డయాక్సైడ్ 2. కార్బన్ మోనాక్సైడ్
3. హైడ్రోజన్ 4. ఆక్సిజన్

**76. నేలబొగ్గు నుండి తయారు చేయలేని పదార్థం**
1. కోక్ 2. కోల్‌తార్
3. కోల్‌గ్యాస్ 4. పారాఫిన్

**77. ఒక వాహకం యొక్క నిర్దిష్ట వైశాల్యం గుండా నిమిషానికి 30 సిల ఆవేశం చలించిన, దానిలో ప్రవహించే విద్యుత్ ప్రవాహ పరిమాణం**
1. 0.5ఎ 2. 30ఎ
3. 2ఎ 4. 1/30 ఎ

**78. సమబాహు పట్టకములో కనిష్ట విచలన కోణం 40 డిగ్రీలు అయిన పతన కోణం విలువ**
1. 100 డిగ్రీలు 2. 20 డిగ్రీలు
3. 50 డిగ్రీలు 4. 40 డిగ్రీలు

**79. క్రింది వానిలో నిర్జీవ అంశాలను గుర్తించండి.**
ఎ. మొక్కలు బి. నీరు
సి. జంతువులు డి. గాలి.
1. ఎ,బి 2. బి,సి
3. బి,డి 4. ఎ,సి

**80. విటమిన్ డి లభించే వనరులు**
ఎ. వెన్న బి. గుడ్లు
సి. గోధుమ డి. చిక్కుడు
1. ఎ మరియు బి 2. బి మరియు డి
3. ఎ మరియు సి 4. సి మరియు డి

**81. ఐక్యరాజ్యసమితి సాధారణ సభ 2005-2015 కాలాన్ని దీనిపై కార్యచరణకు అంతర్జాతీయ దశాబ్దంగా ప్రకటించింది.**
1. జీవం కోసం జలం
2. ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు 3. జీవ వైవిధ్యం
4. సుస్థిరాభివృద్ధి కోసం జలం

**82. పంటకాలపు పండుగలను గుర్తించండి.**
ఎ. హోళి బి. దీపావళి
సి. ఏరువాక డి. సంక్రాంతి
1. సి మాత్రమే 2. డి మాత్రమే
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, డి

**83. క్రింది వానిని జతపరచండి.**
ఎ. రిసర్పిన్ 1. మత్తుమందు
బి. స్కోపోలమైన్ 2. నాడీ వ్యవస్థ ఉత్తేజ కారకం
సి. పైరిత్రాయిడ్‌లు 3. పాము కాటుకి మందు
డి. కెఫెన్ 4. కీటకనాశనులు
1. ఎ-3, బి-4, సి-1, డి-2
2. ఎ-2, బి-1, సి-3, డి-4
3. ఎ-3, బి-1, సి-4, డి-2
4. ఎ-2, బి-3, సి-4, డి-1

**84. జనకుల యుగ్మ వికల్పకాలాలలో ఏదో ఒక కారకం యధేచ్ఛగా సంతతికి అందించబడుతుంది. ఇది**
1. బహిర్గతత్వ సూత్రం
2. స్వతంత్ర వ్యూహన సూత్రం
3. ఆర్జిత గుణాల అనువంశికతా సూత్రం
4. పృథక్కకరణ సూత్రం

**85. బెండు కణాలను నిర్జీవంగా, కణాంతరావకాశాలు లేకుండా దగ్గరగా మరియు నీరు, గాలి చొర బడకుండా చేయు పదార్థం**
1. సెల్యులోజ్ 2. లిగ్నిన్
3. పెక్టిన్ 4. సూబరిన్

**86. సరికాని వాక్యాన్ని గుర్తించండి**
1. తేనె యొక్క నాణ్యత అందుబాటులోని పచ్చిక బయళ్ళపై ఆధారపడును.
2. ఇండియన్ బీ లకు, ఇతర తేనెటీగల కంటే అధికంగా తేనెను సేకరించే సామర్థ్యం ఉంది.
3. తేనె తుట్టెలు మైనానికి వనరులు.
4. ఇటాలియన్ రకానికి చెందిన ఎపిస్‌మెల్లీఫెరా ను వాణిజ్యపరంగా అధిక తేనె ఉత్పత్తికి వినియోగిస్తారు.

**87. పంచ్‌మర్హి జీవావరణ రిజర్వ్‌లో కల వన్యప్రాణి అభయారణ్యం**
1. మధుమలై అభయారణ్యం
2. బోరి అభయారణ్యం
3. చిన్నార్ అభయారణ్యం
4. గోవింద్ అభయారణ్యం

**88. హార్థిక వలయంలో 'లబ్' శబ్దం దీని వలన ఉత్పత్తి అగును.**
1. దైహిక మరియు పుపుస కవాటాలు తెరుచుకొనుట
2. త్రిపత్ర, ద్విపత్ర కవాటాలు తెరుచుకొనుట.
3. త్రిపత్ర, ద్విపత్ర కవాటాలు మూసుకొనుట.
4. దైహిక మరియు పుపుస కవాటాలు మూసుకొనుట.

**89. ప్రకటన (ఎ) - చలన దశలో సెంట్రోమియర్ చీలి రెండు క్రొమాటిడ్‌లు వేరగును.**
**కారణం (ఆర్) - సెంట్రోమియర్‌లను అంటి ఉన్న కండె తంతువులు సంకోచించి క్రొమాటిడ్లను ధృవాల వైపు లాగును.**
**సరైన ఐచ్ఛికాన్ని ఎన్నుకోండి.**
1. ఎ మరియు ఆర్ రెండూ సత్యం, ఆర్, ఎ కి సరైన వివరణ
2. ఎ మరియు ఆర్ రెండూ సత్యం, ఆర్, ఎ కి సరైన వివరణ కాదు.
3. ఎ సత్యం, ఆర్ అసత్యం
4. ఎ అసత్యం, ఆర్ సత్యం.

**జవాబులు :**

48)1, 49)2, 50)2, 51)3, 52)1, 53)2,
54)3, 55)2, 56)3, 57)4, 58)3, 59)3,
60)3, 61)2, 62)3, 63)4, 64)4, 65)2,
66)2, 67)1, 68)3, 69)3, 70)4, 71)4,
72)2, 73)4, 74)4, 75)1, 76)4, 77)1,
78)3, 79)3, 80)1, 81)1, 82)4, 83)3,
84)4, 85)4, 86)2, 87)2, 88)3, 89)1

సూర్య
www.suryaa.com



# బదిలీపై వెళ్లిపో లేకపోతే ఉద్యోగం మానుకో...

- ఏజెన్సీ నిర్వాహకులు వేధింపులకు గురి
- ఓ కాంట్రాక్టర్ ఉద్యోగి ఆవేదన
- ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకుంటున్న కాంట్రాక్టు ఉద్యోగి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఉద్యోగం వచ్చిందని సంతోషపడే ఆనందం లోపల, ఆ సంతోషం మున్నాళ్ల ముచ్చటగా అయిపోయిందని పశువర్ధక శాఖ, సంచార ఆరోగ్యసేవలో కాంట్రాక్టు ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్న జయసూర్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఏజెన్సీ కింద పత్తికొండ సంచార ఆరోగ్య సేవలో కాంట్రాక్టు ఉద్యోగిగా రూ.18వేల జీతంతో విధులు నిర్వర్తిస్తున్నానని, అయితే ఏజెన్సీ నిర్వాహకులు బదిలీపై చిత్తూరు జిల్లాకు వెళ్ళి పోవాలని ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పత్తికొండకు వేరొకరిని నియమించామని, నీవు



మాట్లాడుతున్న ఉద్యోగి జయకృష్ణ

ఉద్యోగం కావాలనుకుంటే చిత్తూరు జిల్లాకు పోవాలని లేకపోతే మానుకోవాలని నీ ఇష్టమంటూ భవ్య ఏజెన్సీ నిర్వాహకులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. తక్కువ జీతంతో దూర ప్రాంతాలకు వెళ్ళి ఉద్యోగం చేయలేమని, బ్రతిమాలుతున్న ఏజెన్సీ నిర్వాహకులు పట్టించుకోవడం లేదన్నారు. ఆదోని మండలం చిన్నపెండేకల్లు గ్రామమైన నేను పత్తికొండలో ఉద్యోగం చేస్తున్నాను. నా జీతం మీదనే మొత్తం కుటుంబం ఆధారపడి ఉందని తెలిపారు. ఉద్యోగం తీసేస్తే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని బాధ పడ్డారు. సంబంధిత అధికారులు నాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన వేడుకున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తే సహించం - వె టర్నరీ రాష్ట్ర అధ్యక్షులు

పశుసంవర్ధక శాఖలో సంచార ఆరోగ్య సేవలో భవ్య ఏజెన్సీ కింద కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న వారిపై వేధింపులకు గురిచేస్తే సహించేది లేదని వెటర్నరీ రాష్ట్ర అధ్యక్షులు హర్షవర్ధన్ పేర్కొన్నారు. పత్తికొండలో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న జయ కృష్ణను ఏజెన్సీ నిర్వాహకులు వేధింపులకు గురి చేస్తున్నారని, చిత్తూరు జిల్లాకు బదిలీ చేయడం దారుణమని, తక్కువ జీతంతో దూర ప్రాంతాల్లో ఉద్యోగం ఎలా చే స్తారన్నారు. ఆయన బదిలీ నిలిపివేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

## - జిల్లా జడ్జి కబర్ధి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి కబర్ధి అన్నారు. బాల కార్మికులను గుర్తించేందుకు జిల్లా జడ్జి కబర్ధితో పాటు కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, ఐసిడిఎస్ పిడి నిర్మల, కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీస్ డిసిబి సెక్రటరీ నాగరాజు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగంలు ప్రత్యక్షంగా కదం తొక్కారు. సంబంధిత శాఖల అధికారుల సహకారంతో నగరంలోని పాతబస్టాండ్, రాజ్ విహార్, పెద్ద మార్కెట్, ఆనంద్ థియేటర్, భూపాల్ కాంప్లెక్స్ మొదలగు ఏరియాలలోని దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఐదు మంది బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడానికి సిబ్బంది అందరు సమిష్టిగా పని చేయాలన్నారు. ఎవరికైనా ఎప్పుడైనా దుకాణాల నందు బాల కార్మికులు కనిపిస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 లేదా హెల్ప్ లైన్ 1098లకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ఘన నివాళులర్పించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ





మన్యం వీరుడికి నివాళులర్పించిన పోలీసులు

భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని పరిమిత వనరులతో బ్రిటీష్ వారిని గడగడలాడించిన పోరాట యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు జావేద్, నారాయణ, ఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## - ఆర్ఓ, కమీషనర్ రవీంద్రబాబు



సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు జాబితా నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు కోరారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ కొత్త ఓటరు నమోదు, మార్పు చేర్పులు, తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని దీనిని సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎవరైనా చిరునామా, పోలింగ్‌బూత్ మార్పు, చనిపోయిన వ్యక్తుల ఓటరు తొలగింపునకు స్థానిక బిఎల్ఓలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు బైకును.. ఢీకొన్న పోలీస్ కారు..



ప్రమాదంలో గాయాలైన ఎస్సై శ్రీనివాసులు



అదుపులోకి తీసుకొన్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ

**కర్నూలు క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూలు నగరం లోని తాలూకా యుపిఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ బైకును పోలీస్ కారు ఢీకొన్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కర్నూలు సిఐడి ప్రాం తీయ కార్యాలయంలో సివిల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పోసా శ్రీనివాసులు కర్నూలు పట్టణంలోని సిల్వర్ జూబ్లీ కాలేజ్ గ్రౌండ్ నుండి తన కూతురు, కుమారులను బుధవారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల సమయంలో ఇంటికి తీసుకొని వెళుతుండగా నగరంలోని తాలూకా యుపిఎస్ పరిధిలో ఉన్న మిస్టర్ ఇడ్లీ హోటల్ దాటిన తర్వాత మానస దాబా వద్ద నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనారాయణ కర్నూలు సిఐడి ప్రాంతీయ కార్యాలయంలో సివిల్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పోసా శ్రీనివాసులు బైకును కారుతో వెనుక వైపు నుండి వచ్చి ఢీకొన్నాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన ప్రమాద బాధితులను కర్నూల్ పట్టణంలోని త్రీ టౌన్ పరిధిలో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పిం చారు. ఈ ప్రమాదంలో ఎస్సై పోసా శ్రీనివాసులు కూతురు కొడుకు లకు స్వల్ప గాయాలయ్యాయని, శ్రీనివాసులకు కుడి మెడిమ వద్ద ఉన్న ఎముక నుజ్జు నుజ్జు అయిందని ఆపరేషన్ నిర్వహిస్తున్నారని సమాచారం.

ఈ ప్రమాదం సంభవించినపుడు దొర్నిపాడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మత్తులో ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాద విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న తాలూకా పోలీసులు దొర్నిపాడు హెడ్ కానిస్టేబుల్ ను అదుపులోకి తీసుకొని కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లో విచారణ కొనసా గిస్తున్నట్లు సమాచారం.

# బనగానపల్లెలో ఇండ్ల పట్టాలకు స్థలాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** సోమవారంనాడు బనగానపల్లె పట్టణంలో ఇండ్ల స్థలాల కోసం రాష్ట్ర రోడ్ల భవనాల మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని భానుముక్కల గ్రామంలో ఉన్న స్థలాలను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరన్ పరిశీలించారు. ఈ సందర్భంగా బనగానపల్లె తహశీల్దార్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ నేడు భానుముక్కల గ్రామంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరన్‌తో కలిసి భానుముక్కల హౌస్ సైట్లను పరిశీలించడం జరిగిందని బనగానపల్లె పట్టణంలో దాదాపుగా 20 సంవత్సరాల నుంచి ఇండ్ల పట్టాలు ఇవ్వకపోవడంతో బి.సి జనార్ధన్ రెడ్డి ఇండ్ల పట్టాలు ఇవ్వాలన్నా ఆకాంక్షతో ఉన్నారని పట్టణంలో 3వేల నుంచి 3500 వరకు ఇండ్ల పట్టాలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని తహశీల్దార్ నారాయణ రెడ్డి తెలిపారు.



స్థలాలను పరిశీలిస్తున్న జె.సి విష్ణుచరన్

# సింగరాజుపల్లెలో ప్రారంభమైన ప్రతిష్ఠ వేడుకలు



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని సింగరాజుపల్లె గ్రామంలో సీతారామచంద్ర స్వామి కామాక్షి సమేత కాశీవిశ్వనాథ స్వామి హరిహర దేవతల నాభిశిల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు బుధవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. పురోహితుల సమక్షంలో ఉదయం స్వామి వార్లకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, యంత్ర పూజ, తదితర ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంకాలం వేళ అంకురార్పణ, శాంతి హోమం, జలాదివాసం, మహా మంగళ హారతులతో నిర్వహించారు. గ్రామంలో ప్రతిష్ఠను పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సందడి నెలకొంది.